News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :48 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఫ్యూచర్ సిటీ కార్యాలయం త్వరగా పూర్తి చేయండి..



ఫ్యూచర్ సిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇవాళ ఫ్యూచర్ సిటీలో నిర్మాణాల పురోగతిని ఆయన పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్‌లో 20 ఎకరాల్లో రు.19 కోట్లతో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఎ) కార్యాలయానికి గతేడాది సెప్టెంబర్?లో సీఎం రేవంత్ రెడ్డి పునాది రాయి వేశారు. అయితే కేరళం పర్యటన ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రి అనంతరం ఫ్యూచర్ సిటీ నిర్మాణాలను పరిశీలించారు.

# తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు..



హైదరాబాద్: ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఉద్యోగ నియామకాల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు ఇంతకుముందు హైకోర్టును ఆశ్రయించారు. మూల్యాంకనంలో తప్పులున్నాయని, నోటిఫికేషన్ రద్దు చేసి.. మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు.విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కనిపించలేదని తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ వాదనలు పరిగణనలోకి తీసుకోకుండానే హైకోర్టు తీర్పునిచ్చిందని కోర్టుకు వివరించారు. మూడుసార్లు మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అక్రమాలకు తావులేకుండా నియామక ప్రక్రియ చేపట్టినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం



దిల్లీ: కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.“కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు” అని కిషన్‌రెడ్డి అన్నారు.

**తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి**

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. “ ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

# తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

- చేయూత కింద 2 లక్షల కొత్త పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్
- మూడేళ్లుగా పేరుకుపోయిన 12 లక్షలకు పైగా దరఖాస్తులు
- లబ్ధిదారుల ఎంపిక అధికారులకు అతిపెద్ద సవాల్



తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

## సమీకృత భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన ‘సమీకృత భూభారతి’ పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## నా పేరు చెప్పి కబ్జాలు, సెటిల్ మెంట్లు చేస్తే కంప్లైంట్ చేయండి



అక్రమార్కులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వార్నింగ్ ఇచ్చారు. తన పేరు చెప్పి సెటిల్ మెంట్లు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో తన పేరు వాడుకుని ఎవరైనా కబ్జాలు, అక్రమ దందాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. పంచాయతీలు, సెటిల్ మెంట్ల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు సైతం పైరవీకారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బండి సంజయ్ సూచించారు. ప్రజలకు సేవ చేస్తూ పార్టీకి మంచి పేరు తెచ్చేవారిని ఎప్పుడూ ప్రోత్సహిస్తానని.. కానీ అక్రమాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎవరైనా తన పేరు చెప్పి వేధింపులకు గురిచేస్తే.. భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే, కరీంనగర్‌లోని తన ఎంపీ కార్యాలయ సిబ్బంది దృష్టికి కూడా ఈ విషయాలను తీసుకురావాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకే గ్రామసభలు...

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమం...
- ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయం...
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
- ఏదుల మండల కేంద్రంలో నూతన తహసిల్దార్ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్





**పెబ్బేరు ఏప్రిల్02 (సి కే న్యూస్)** పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల మన్ననలు చూరగొంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఏదుల మండలం ఏదుల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు తెలంగాణ గీతాలాపన చేసి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు.గ్రామంలో అమలు చేసిన వివిధ ప్రభుత్వ పథకాలు వాటిని పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు.గ్రామంలో రైతు రుణమాఫీ పొందిన లబ్ధిదారులు, జరిగిన రుణమాఫీ మొత్తం, రైతు భరోసా, వరి ధాన్యం సేకరణ చెల్లించిన నగదు, మొత్తం రేషన్ కార్డులు, కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు, ఇంకా మంజూరు చేయాల్సి ఉన్న వివరాలు, స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్ల లబ్ధిదారులు, ఉచిత చీరల పంపిణీ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించిన పనిదినాలు, మంజూరు అయిన వేతనం, చేపట్టిన పనులు, అంచనా విలువ తదితర అంశాలను లబ్ధిదారుల పేర్లతో సహా చదివి వినిపించారు.గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యతల పై గ్రామ సభలో చర్చించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గొప్ప కార్యక్రమమని, ఒకే రోజు జిల్లాలోని 268 గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.గ్రామంలో ప్రజలకు జరిగిన మంచిని తెలియజేయడమే కాకుండా, ఇంకా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాల విషయాలని గ్రామసభ ముందు ఉంచడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళా శక్తి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్, ఉచిత చీరల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను అందుకుంటుందన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు.దాంతో పాటుగా రైతులకు రూ. 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అన్నారు.ఇవే కాకుండా యంగిండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం అందించిందన్నారు.ఏదుల గ్రామంలో 303 మంది రైతులకు గాను మొత్తం రూ. 2.77 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు.గ్రామంలో మొత్తం 1351 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 192 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు.పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు.గ్రామంలో 489 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్తగా పెన్షన్లను కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు.త్వరలోనే ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు కూడా అడుగులు ముందుకు పడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఏదుల మండల కేంద్రంలో గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి నూతన బస్టాండును నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా కలెక్టర్ ద్వారా పాఠశాల భవన నిర్మాణం కోసం కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా రూ. 480 కోట్లతో రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా 1.75 లక్షల మంది రైతులకు రూ. 250 కోట్లతో రైతు భరోసా అందించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం విద్యార్థుల ఆకలి తీర్చేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు.తల్లిదండ్రుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎదుల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు.అదేవిధంగా ఏదుల మండలంలో రైతుల విజ్ఞప్తి మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఏదుల గ్రామం విషయానికి వస్తే గ్రామంలో 36 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.మొత్తం 450 మంది రైతుల నుంచి 2025-26 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి రూ.6.19 లక్షలు రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు.670 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 82 మహిళా స్వయం సహాయక సంఘాలకు 11.13 లక్షలు రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు.ఇంకా సంక్షేమ పథకాల లబ్ధి కావాల్సిన వారు గ్రామసభ హెల్ప్ డెస్క్ లో అర్జీ ఇవ్వాలని సూచించారు.

**నూతన తహసిల్దార్ కార్యాలయ భవనం ప్రారంభం...**

ఏదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే మెఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభించారు.శిలాఫలకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనంలో పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గేదెల కొత్త మండలం కోసం ప్రభుత్వ భవనాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.అయినప్పటికీ మండల తహసిల్దార్ కార్యాలయం తొందరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రూ. 32 లక్షలు తన సొంత నిధులతో భవనాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు.ఇక మండల ప్రజలందరికీ కొత్త తహసీల్దార్ భవనం ద్వారా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు ముబీనా, మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ పరశురామ్, ఇతర అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఘనంగా హనుమాన్ జయంతి ర్యాలీ



**పెబ్బేరు ఏప్రిల్02 (సి కే న్యూస్)** హనుమాన్ బజరంగ్ దళ్, హిందూ వాహిని ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలో ఘనంగా శోభయాత్రను నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ వాహిని సంఘం సభ్యులు మాట్లాడుతూ... హునుమంతుని పేరుతో 1984లో రామరథయాత్రకు రక్షణగా బజరంగ్‌దళ్ సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు.ఆనాటి నుంచి నేటి వరకు హిందూ సమాజం కోసం పని చేస్తున్నదని అన్నారు.కార్యక్రమంలో హిందు వాహిని సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క మా ట్రాక్టర్ ట్రక్ జాడ ఏది.?

- “ఒకటికి రెండు శాఖలను మినిస్టర్ రూల్ చేసినందుకే పంచాయతీ ట్రాక్టర్ ట్రక్కు పై అశ్రద్ధ నా.?”
- “ఒకరికి ఇద్దరు మంత్రులు మండలానికి రాగలుగుతున్నారు కానీ, ట్రక్ ఆచూకీ కనిపెట్టలేక పోతున్నారు..”
- “గ్రామ సభలో సర్పంచ్ మౌనం వెనకాల దాగి ఉన్న, “హస్తం” ఎవరిది.?”
- “గ్రామ సభలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు. గ్రామస్తుల ప్రశ్నలకు నీళ్లు మింగిన అధికారులు..”
- “గ్రామ సభలో అధికారులకు ఎదురుదెబ్బ.”
- “ములుగు జిల్లా వెంకటాపురం మండలం మినీ గ్రామపంచాయతీ లో దారుణం.”
- “రాత్రి వేళలో గ్రామసభ ఆహ్వాన ప్రచారంపై పలు రకాల అనుమానాలు.?”
- “ప్రభుత్వం మెప్పు కోసమే గ్రామ సభ కొనసాగిస్తునట్టుగా, ప్రతిపక్ష పార్టీల ఆరోపణ..”



**“ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్.”**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ శాఖ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా. ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి చేర్చాలి అనే ఉద్దేశంతో... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలనే - ప్రగతి పాలన, అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో ది 02:04:2026 న మండలాల వారీగా సకల అధికారుల సమక్షంలో గ్రామసభ ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టారు.. ఈ క్రమంలో ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని మినీ గ్రామ పంచాయతీ గ్రామ సభలో అధికారులకు చుక్క ఎదురయింది... ములుగు జిల్లా వెంకటాపురం మండలం మినీ గ్రామపంచాయతీలో బడ్జెట్ కంటే” గ్రామంలో సమస్యలే ఎక్కువగా ఉన్నాయి అన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు... ప్రజల ప్రశ్నలకు అధికారుల దగ్గర సమాధానం లేక .! గ్రామస్తుల మాట దాటేస్తూ, ప్రభుత్వం ప్రజలకు అధికారుల ద్వారా ఏం తెలియజేయాలనుకుందో, అనే అంశాలను, మరియు అభివృద్ధి చిత్రాలను ఫోన్ ద్వారా చూపించి అధికారులు గ్రామసభలో కాలం వెళ్లబుచ్చారు.. దాదాపు రెండేళ్ల పై మాటే” మినీ గ్రామపంచాయతీలో పంచాయతీ ట్రాక్టర్ ట్రక్కు చోరీకి గురై.... ఇప్పటిదాకా ట్రాక్టర్ ట్రక్కు జడ మాత్రం.! ఒక అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలిపోయింది.. ఈరోజు మినీ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు మండల అధికారులపై అంగన్వాడి, త్రాగునీరు సమస్య, తడి చెత్త, పొడి చెత్త, డ్రైనేజీ వ్యవస్థ, అంటూ పలు విషయాలలో మండిపడ్డారు... గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చెప్పిన పనులు, పథకాలు, ప్రజలకు అందచేయడం కాదు... ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత అధికారులది అన్న విషయాన్ని గ్రామస్తులు గ్రామసభలో గ్రామ అధికారులకు మరోమారు గుర్తు చేశారు... మొత్తానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలతో విసిగి చెందిన జనం గ్రామ సభలో గ్రామ అధికారులకు చెమటలు పట్టించే ఉంటారు అనే అంశం ప్రజల్లో ఒక సందేహంగానే కొనసాగుతుంది...

## సత్యవతి కి నివాళులర్పించిన చింతకాని మండలం టిడిపి అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చిన్న మండవ గ్రామ మాజీ ఉప సర్పంచ్ పర్సగానీ వీరబాబు తల్లి సత్యవతి అనారోగ్యంతో మరణించినారు గురువారం చిన్న మండవ గ్రామంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసినారు ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన, గ్రామసభ

**పాలంపల్లి లో సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ గీతం ఆలపించిన, ప్రజాప్రతినిధులు**



**ఎప్రిల్ 02 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99వ రోజుల ప్రణాళికలలో భాగంగా గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ నిర్వహించారు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలు వివరించారు ప్రతి అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు, అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడలని తెలుపుతూ, ప్రతి ఒక్కరు సహకరించాలని వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో, స్పెషల్ ఆఫీసర్ శ్రీశైలం, కార్యదర్శి ప్రశాంత్, జిపిఓ నరేందర్ రెడ్డి, వారు కూడా ప్రభుత్వం చేపట్టిన పథకాలపై మరియు అందించిన పతాకాలపై వివిధ అంశాలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో పొలంపల్లి గ్రామ పాలకవర్గం సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి, ఉప సర్పంచ్ సత్య గౌడ్, వార్డు సభ్యులు చౌడం సప్న, యాట మౌనిక, చింతకాయల ప్రవీణ్, మైలారం రాజు, కొండి కలమ్మ, రాపాకుల శేఖర్ గౌడ్, గరిగే మంజుల, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్ మమత, ఆశ వర్కర్ లక్ష్మి, మహిళా సంఘాల సిఏ మేనక, హెల్త్ డిపార్ట్మెంట్, నవనీత, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, పొలంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎస్పి మండల అధ్యకుడు టప్ప బాను,గ్రామ పెద్దలు, వెన్నెలి సత్యం,పి రాజు,టీ భాస్కర్, నర్సింలు, బాలకృష్ణ, మల్లేశం, యాదగిరి, కే యాదగిరి, సురేష్, రవి, కిషన్, వెంకటేష్, నర్సింలు, రాములు, నాగయ్య, మాజీ సర్పంచ్ లు, యూత్ నాయకులు డ్వాక్రా, మహిళలు గ్రామ ప్రజలు, పాల్గొన్నారు

## తిర్లాపురం గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఉదయం 10:00 గంటలకు ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ గ్రామసభకు గౌరవ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు అధ్యక్షత వహించారు.లి

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా స్పెషల్ ఆఫీసర్ జి. ప్రశాంత్ పాల్గొన్నారు.

అలాగే ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి , వైద్య శాఖ నుండి,అంగన్వాడీ కేంద్రం,నుండి ఆశవర్కర్, హై స్కూల్ హెడ్మాస్టర్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు, వివిధ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యచరణ (ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక) గురించి గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేశారు.

అదేవిధంగా గ్రామంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై గ్రామసభలో చర్చించి పలు కీలక తీర్మానాలు ఆమోదించారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పాన్ని ఈ గ్రామసభ మరోసారి స్పష్టం చేసింది.

## జీవో 60ని రద్దు చేయాలి..


### వినతి పత్రం అందజేసిన సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఉషన్న




**పెబ్బేరు ఏప్రిల్02 (సి కే న్యూస్)** జీవో 60ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎంవీఐ వాసుదేవారావుకు గురువారం సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఉషన్న వినతిపత్రం అందజేశారు. వాహన యజమానుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇప్పటికే ట్యాక్సు, టోల్ ఫీజులు, డీజిల్ ధరలతో వాహన యజమానులు నలిగిపోతున్నారని, ఈ జీవో మరింత భారంగా మారిందని, వాహనాలకు వేల రూపాయల అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి,తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు మన్యం,విజన్,సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02,** గురువారం నాడు శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ ఐ.డి.ఒ.సి. భద్రాద్రి కొత్తగూడెం నందు ఉ॥11:00 ని॥లకు కార్యక్రమము ఏర్పాటు చేసినారు. శ్రీ. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్రపటమునకు పూల మాలను వేసి కార్యక్రమమును ప్రారంభించినారు, తదుపరి శ్రీ సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని కులవృత్తిని ప్రోత్సహకరంగా సాగే సూచనలు చేయడం జరిగినది. ప్రభుత్వం అందించే.ఫలాలను గ్రామ స్థాయి వరకు సమాచారం అందించాలని తెలియజేసినారు. ఈ కార్యాక్రమంలో బండి రాజుగౌడ్ ,బుర్ర ధన్రాజ్ కమ్మగారని శంకర్ గౌడ్ ,పాసినివెంకన్నగౌడ్ ,బొమ్మగాని రమేష్ గౌడ్ ,లక్ష్మీనారాయణ గౌడ్ ,సరేష్ గౌడ్ ,శ్రీమతి పి. విజయలక్ష్మి, కన్వీనర్ /జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయ సిబ్బంది కార్యాక్రమంలో పాల్గొన్నారు. తదుపరి పలువురు బి.సి. నాయకులు ప్రసంగించినారు,

# మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం

- పేద కుటుంబాల ఉపాధికి ఊతమిచ్చిన ఉచిత ప్రయాణం
- ఆర్థిక స్వాలంబన దిశగా మహిళల అడుగులు
- శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
- ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి
- రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్లకు చేరిన జీరో ఛార్జీ టిక్కెట్లు
- ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02**మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ ఆరుగ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వాలంబన దిశగా గొప్ప అడుగు అని, నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి, ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని, నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్ల జీరో ఛార్జీ టిక్కెట్లు నమోదయ్యాయని, దీనివల్ల మహిళలకు సుమారు రూ. 10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ పథకం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు మార్కెటింగ్, ఇతర ఉపాధి పనులకు వెళ్లేందుకు ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకొని లబ్ధిపొందిన పలువురు మహిళలను ఎమ్మెల్యే శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్య లక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది వై నాగేశ్వర్ రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన శిక్షణ తరగతులను వాయిదా వేయాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్ కు తపస్ వినతి పత్రం**




**ఏప్రిల్ 02 (సీ కే న్యూస్) చేగుంట :**పదో తరగతి పరీక్షలు కొనసాగుతుండడం, 10వ తరగతి పరీక్షల మూల్యాంకనం లో ఉపాధ్యాయ సిబ్బంది ఉండటం, ఈ నెల 10 నుంచి 18 వరకు ఎస్ఏ 2 పరీక్షలు ఉండడం, ఇదే నెలలో తెలంగాణ ఓపెన్ టెన్త్ పరీక్షలు ప్రారంభం అవడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని జనగణనకు సంబంధించి విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు
ఏప్రిల్ 23 తర్వాత ట్రైనింగ్ ఇవ్వవలసిందిగా కోరుతూ మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్ కు, తపస్ మెదక్ జిల్లా పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్దు,జిల్లా కోశాధికారి మంగ నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షులు గడిల మాధవరెడ్డి,ర్యావ శ్రీధర్ రెడ్డి, హవెలి ఘనపూర్ మండల అధ్యక్షులు తుందెన బిక్షపతి, చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# యువత సమస్యలపై నిరంతర పోరాటం ఏఐ వైఎఫ్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింత కాని మండలం కోడుమూరు గ్రామంలో అఖిలభారత యువజన సమాఖ్య ౼ాఅఎట గ్రామ శాఖ మహాసభ ౼ాఅఎట మండల నాయకులు బోళ్ల భాను అధ్యక్షతన యువజన సంఘం జిల్లా మాజీ నాయకులు కూచిపూడి రవి ఇంటిదగ్గర జరిగింది,౼ాఅఎట యువజన సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి మహేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో యువత సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు, యువకులు బెట్టింగ్ యాప్ల పట్ల దూరంగా ఉండాలని కోరారు, ఈ యాప్ల వల్ల జీవితాలు పోతున్నాయని, కుటుంబాలు చిన్నాభిన్న అవుతున్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి చింతల




రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్, కోశాధికారి కొల్లి రవి, మాజీ యువజన నాయకులు నీరుడు గోవిందరావు, నక్కనబోయిన కృష్ణ, నారపోగు నాగార్జును, తదితరులు పాల్గొన్నారు... గ్రామ యువజన సమాఖ్య అధ్యక్షులుగా గాడుదుల అనిల్,



కార్యదర్శిగా కూచిపూడి సందీప్, 9 మంది కమిటీ సభ్యులు నూకల సాయి, కోటగిరి సైదారావు, నక్కన బోయిన ప్రవీణ్, రాజేష్, కాంపల్లి నవీన్, నారపోగు అశోక్, చిట్టి మోదు నవీన్, పవన్ చారి, రేగళ్ల రామ కృష్ణ ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక-గ్రామసభ




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** జగనాధపురం గ్రామంలో రైతు వేదిక నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ లో నిర్వహించడం జరిగినది. గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న సభను ఉద్దేశించి: ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల్లో మూడు నెలలు పూర్తయింది. ఆర్థిక సవాళ్లు అధిగమిస్తూ గత పాలకులు తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా మన ప్రభుత్వం పని చేస్తుంది. మేము పాలు కులం కాదు సేవకులం అనే నినాదంతో..
మన ప్రజా ప్రభుత్వం:-మహాలక్ష్మి పథకం. ఉచిత బస్సు సౌకర్యం. 500 కే గ్యాస్ సిలిండర్. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్. ఆరోగ్యశ్రీ. రేషన్ కార్డులు. సన్న బియ్యం. ఇందిరమ్మ ఇల్లు. మహిళా సాధికారత వంటి పథకాలు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం. ప్రజా ప్రభుత్వం సేవా భావంతో పనిచేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి. మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. ఉప సర్పంచ్ శ్రీదేవి. సొసైటీ సీఈవో శ్రీనివాసరావు. స్పెషల్ ఆఫీసర్. ఏఈఓ కార్తీక్. హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు. ఖఅఎ రజిని. కార్యదర్శి కృష్ణమాచారి. ఆశ వర్కర్. గ్రామ దీపిక. ఫీల్డ్ అసిస్టెంట్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలోనే అత్యాధునిక వైద్యం....

**టేకులపల్లి రిమ్స్ హాస్పిటల్ లో ఒకే రోజు మూడు ఆపరేషన్లు విజయవంతం...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02,** టేకులపల్లి మండల కేంద్రంలో స్థానిక రిమ్స్ హాస్పిటల్లో ఒకే రోజు మూడు కీలక శస్త్రచికిత్సలు గురువారం విజయవంతంగా చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో వైద్యులు కష్టమైన ఆపరేషన్లను కూడా చేస్తున్నట్లు టేకులపల్లి రిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఆపరేషన్లు హిస్టరెక్టమీ (గర్భ సంచి తొలగింపు), లిపోమా (కణితి గడ్డలు తొలగింపు), అపెండిక్స్ (24 గంటల తీవ్రమైన నొప్పితో అత్యవసర శస్త్రచికిత్స), ఈ మూడు శస్త్రచికిత్సలను ఎంఎస్ సర్జన్స్ బృందం నిపుణులైన గైనకాలజీ, జనరల్ సర్జన్ అనస్తీషియా వైద్యులు సమన్వయంతో నిర్వహించినట్లు రిమ్స్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ తెలిపారు. శస్త్రచికిత్సలు పూర్తయ్యాక, పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ నరేష్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా చూసుకుంటున్నారని, ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు.ఆదివాసి గిరిజన ప్రాంతమైన టేకులపల్లిలో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఊరటనిస్తోందని, స్థానికులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ, ఆసుపత్రి నిర్వహణపై కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సేవలకు నూతన దిశ... భరోసా కేంద్రం ప్రభుత్వ భవనానికి తరలింపు: జిల్లా ఎస్పీ




**జఖ న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా** వనపర్తి, మార్చి--02: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ భవనానికి తరలించే ప్రక్రియ వేగవంతమైంది. ఈ క్రమంలో డీఎస్పీ కార్యాలయం సమీపంలోని ఎస్సై పాత నివాస భవనంలో చేపడుతున్న మరమ్మత్తు పనులను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా ప్రభుత్వ భవనాల్లోనే నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో, భరోసా కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో కొత్త భవనానికి మార్చుతున్నామని తెలిపారు. సిబ్బందికి అనుకూల వాతావరణం, అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.
మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి, భరోసా కేంద్రాన్ని త్వరలోనే కొత్త భవనంలో ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, భరోసా ఎస్సై అంజద్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై శశిధర్, భరోసా కోఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**గౌడల కోసం ఎకరా స్థలంలో సామూహిక భవనం నిర్మాణం**



**CK న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:** బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గెరిల్లా యుద్ధ విధానంతో గోల్కొండ కోటపై జెండా ఎగరవేసి, బహుజనుల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొఘల్ పాలకులు మరియు జమీందారుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ పేదలు, బహుజనుల రక్షకుడిగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గౌడ సోదరుల సౌకర్యార్థం ఒక ఎకరా స్థలంలో సామూహిక భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక .. గ్రామసభ....




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం రాఘవాపురం గ్రామపంచాయతీలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ ప్రణాళిక గ్రామసభ సర్పంచ్ కాంపల్లి కోటమ్మ అధ్యక్షతన జరిగింది, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్, వార్డు సభ్యులు దొబ్బల నరసింహారావు, కాంపల్లి రమేష్, వల్లమాని రాంబాబు, వడ్డే నిరోష, సింగారపు నాగమ్మ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాంబాబు, అంగన్వాడీ కార్యకర్త సిహెచ్ కనకమ్మ, ఐకెపి ధనలక్ష్మి, ఆశ కార్యకర్త పద్మ, రేషన్ డీలర్ కొల్లి రవి, మాజీ ఉప సర్పంచ్ దొబ్బల విజయ, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు వినతి పత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ రైతు వేదికలో జరిగిన గ్రామసభలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి, సెక్రటరీ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అకాల వర్షాలు రాకముందే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, పండించిన ప్రతి గింజ మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, సకాలంలో కొన్న ధాన్యం డబ్బులు రైతులకు అందేలా చూడాలని. ఈ వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తోటకూరి వెంకట నరసయ్య ఆలస్యం రవి, రైతులు పాల్గొన్నారు.

## సంగం గ్రామంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించినారు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 2.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో హనుమాన్ గుడి దగ్గర గ్రామ ప్రజలు గ్రామ సర్పంచి మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు తాడూరు లలితా లింగస్వామి కాసుల కృష్ణ గౌడ్ కీసరి రాంరెడ్డి కందుల తానేష్ గౌడ్ మంద నరసింహ ముదిరాజ్ యూత్ సభ్యులు హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి పూలమాలవేసి భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు నెంబర్లు హనుమాన్ భక్తులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీజీఆర్ సెట్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 02 2026:** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ గురుకుల కళాశాలలు (జనరల్) మరియు కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకులాల జిల్లా కన్వీనర్ వేము రాజు తెలిపారు.
మార్చి 2026లో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు రూ.200 ఫీజుతో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు.
జనరల్ రెసిడెన్షియల్ గురుకులాల్లో ఇంగ్లీష్ మీడియంలో MPC, BiPC, MEC గ్రూపులు అందుబాటులో ఉండగా, కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ఫ్రీజ, దీఇూజ, జజుజ గ్రూపుల్లో మాత్రమే ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.
ప్రవేశ పరీక్షను మే 3న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ http://tgrjc.cgg.gov.in? ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 040-24734899 లేదా 18004252428 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వడియారం గ్రామ సభలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ఏప్రిల్ 02 (సీ కే న్యూస్) చేగుంట** వడియారం గ్రామంలో గురువారం నిర్వహించిన 'ప్రజాపాలన గ్రామ సభ ప్రగతి ప్రణాళిక' గ్రామ సభకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు, అభివృద్ధి లక్ష్యాలపై చేసిన ప్రసంగాన్ని గ్రామ సర్పంచ్ ఎ. సాయి కుమార్ గౌడ్ చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి హేమ భార్గవి, మెడికల్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ బండారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఎంపీఓ విజయపాల్ తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏన్కూర్‌లో బ్యాంకులకు టోకరా

**గోల్డ్ అప్రైజర్‌తో కుమ్మక్కై భారీ మోసం...నలుగురు అరెస్ట్**

**రూ. 9.53 లక్షల బ్యాంకు రుణం కాజేసిన ముఠా**

**బ్యాంకు వేలంలో బయటపడిన నకిలీ బంగారం**







**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఏప్రిల్ 02 2026:** కల్లూరు డివిజన్ పరిధిలోని ఏన్కూర్ పోలీస్ స్టేషన్ హద్దుల్లో నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు పొందిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.
తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ఏన్కూర్ శాఖ నిర్వాహకుడు కె.వి. ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా 2024 సంవత్సరంలో బంగారు ఆభరణాల విలువ నిర్ధారించే అధికారి (గోల్డ్ అప్రైజర్) శ్రీపాది సతీష్, శ్రీపాది మౌనిక, రామచంద్రోజు జయమ్మ, రామచంద్రోజు నరేష్‌లు కలిసి సుమారు 242.25 గ్రాముల నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా చూపించి రూ. 9,53,000 విలువైన రుణాలను పొందినట్లు పోలీసులు గుర్తించారు.
తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో సంబంధిత ఖాతాలు నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పీఏ) మారాయి. అనంతరం బ్యాంకు అధికారులు వేలం ప్రక్రియ చేపట్టగా తాకట్టు పెట్టిన ఆభరణాలు నకిలీవని బయటపడింది. దీంతో బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఈ కేసులో నిందితులైన శ్రీపాది సతీష్, రామచంద్రోజు జయమ్మ, రామచంద్రోజు నరేష్‌లను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. మరో నిందితురాలు శ్రీపాది మౌనిక పరారీలో ఉన్నట్లు సమాచారం.
ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన
చర్యలు తప్పవని ఏసీపీ వసుంధర యాదవ్ హెచ్చరించారు. ప్రజలు బ్యాంకింగ్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ పథకాలును సద్వినియోగం చేసుకోండి

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ప్రభుత్వ పథకాలును సద్వినియోగం చేసుకోండి అనినాగులవంచ సర్పంచ్ నారగానిరాంబాయి,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటివెంకటేశ్వరరావు అన్నారు.నాగులవంచ గ్రామ రైతు వేదికలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది. సభనుఉద్దేశించి ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిరెండుసంవత్సరాల్లో మూడు నెలలు పూర్తయింది. ఆర్థిక సవాళ్లు అధిగమిస్తూ గత పాలకులు తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా మన ప్రభుత్వం పని చేస్తుంది. మేము పాలు కులం కాదు సేవకులం అనే నినాదంతో మహాలక్ష్మి పథకం. ఉచిత బస్సు సౌకర్యం. 500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత, ఆరోగ్యశ్రీ. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సాధికారత వంటి పథకాలు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,ప్రజా ప్రభుత్వం సేవా భావంతో పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ బుద్దే చిరంజీవి, ఉప సర్పంచ్ అంబటి శరత్, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం,గ్రామ వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు,
అంబటి శాంతయ్య,ఆలస్యం రవి, వంకాయలపాటి లచ్చయ్య,తోటకూరి వెంకటనరసయ్య,కోలేటి నాగేశ్వరరావు,గార్లపాటి కాంతారావు,కోలేటి పెద్ద బ్రహ్మయ్య, పడిశాల ఆనందరావు,ఆలస్యం శ్రీను, అబాల వెంకన్న, కదిమళ్ళ రామారావు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి వేణు, సూపర్వేజర్ కృష్ణరావు, సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరరావు,అంగన్వాడీ టీచర్స్,ఐకెపి సభ్యులు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,వివిధ రాజకీయ పార్టీనాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

